M.S.Raman.



# కలకరిగింది

ముద్దంశెట్టి హనుమంతరావు

పద్మ నృత్య ప్రదర్శన పూర్తయ్యింది. కరతాళధ్వనులతో హాలు ప్రతిధ్వనించింది. ప్రముఖులు చాలా బాగుందన్న ప్రశంసే అందరి నోటా వెలువడుతోంది.

పద్మ గ్రీన్‌రూమ్‌లోకి వచ్చి, అద్దం ముందు కూర్చుని మేకప్ తీస్తోంది. గుండెల్లో యేదో [illegible] వుంది.

కొంచెంసేపయాక, రామానుజం రయ్యి మంటూ పద్మ దగ్గరికి వచ్చాడు. అతని మొహంలో ఆనందం ప్రస్ఫుటమౌతోంది.

"అమ్మాయ్ పద్మా, వేగిరం మనం ఇక్కడ్నించి బైటపడ్డం మంచిది. ప్రేక్షకులతో పాటే నువ్వు బయట ప్రోగ్రాము యేమాత్రం బాగోలేకపోయినా తిడతారు. అప్పుడు వారి దగ్గర్నుండి యెలా తప్పించుకోవడమా అని చూస్తాం. ప్రోగ్రాము బాగుంటే, ప్రశంసలతో ఉక్కిరి బిక్కిరి చేస్తారు. అప్పుడూ అని పించుకుని యెలా తప్పుకోవడమా అని. అదీ బాధే! చూశావా అవతల యెంతమంది నిన్ను కలుసుకోవడానికి ఆసక్తితో యెదురు చూస్తున్నారో! అందరూ నీ నృత్యం గురించి చెప్పలేనంతగా పొగిడేస్తున్నారు. ఒక్కసారి అంతమందిని చూసేసరికి నిజంగా నాకు భయం కలిగిందంటే నమ్ము. అన్నట్టు యెవరో ఒక యువకుడు వచ్చాడమ్మా: ఖరీదైన సూటులో వున్నాడు. చూస్తుంటే బాగా డబ్బున్న వ్యక్తిలాగే వున్నాడు. నిన్ను ఓసారి కలుసుకోవాలన్నాడు..." అంటూ చెప్పుకుపోయాడు.

ఆ యువకుడి గురించి తండ్రి చెప్తున్న మాటలు పద్మలో ఆసక్తినీ, వుత్సాహాన్నీ రేకెత్తించాయి.

"ఆయన్ని కూడా వెళ్ళిపోమన్నారా?" అంది సూటిగా చూస్తూ.

"మరేం చేయనమ్మా? ఒకర్ని రానిస్తే మిగతావాళ్ళు వూరుకుంటారా? అందుకే అతనికి మాత్రం చెప్పాను- మనింటికి



4

రమ్మని...మనంఎక్కడవుంటుందీ చెప్పాన్లే..."

పద్మ తృప్తిగా నిట్టూర్చింది. "మంచిపని చేశారు నాన్నా."

అప్పుడే శ్రీనివాసరావు లోపలికి వచ్చాడు. అతన్నిచూసి పద్మ లేచినుంచుంది.

"మిస్ పద్మా, యివ్వాళ మీ నృత్య ప్రదర్శన వండర్‌ఫుల్‌గా వుంది. అంతా మిమ్మల్ని అభినందిస్తున్న వాళ్ళే! మీ దర్శన భాగ్యంకోసం యెంతో మంది బైట కాచు క్కూర్చున్నారుచూడండి...మీరు వీళ్ళ యెదుట పడితే, అంత త్వరగా యిల్లు చేరలేరు... ఆటోగ్రాఫ్‌లంటూ విసిగించేస్తారు. పదండి... వెనుకనుండి పోదాం. కారుకూడా అక్కడే వుంచాను. అన్నట్టు రామానుజంగారూ! కాంట్రాక్టు ప్రకారం మిస్ పద్మకు రావల్సిన పైకం యిదిగోండి. లెక్కబెట్టుకోండి..." డబ్బు అందించాడు శ్రీనివాసరావు.

రామానుజం జాగ్రత్తగా డబ్బు లెక్కబెట్టు కుంటున్నాడు. పద్మ జుత్తు సవరించుకుంటోంది. శ్రీనివాసరావు దృష్టి ఆమె మీదే కేంద్రీక రించింది. ఆ క్షణంలో ఆమె అప్సరసలా అగుపిస్తోంది. అతనికి కాస్త నిరుత్సాహం కలిగించింది.

రామానుజం డబ్బు లెక్కబెట్టడం పూర్తి చేసి, భద్రంగా జేబులోపెట్టి"పదండి"అన్నాడు.

పద్మ,తన వానిటీబాగ్ పట్టుకుని బైలుదేరింది.

"మీ నృత్యప్రదర్శన మరోసారి యేర్పాటు చెయ్యాలని వుంది. ఏమంటారు మిస్ పద్మా?" మందహాసంతో అన్నాడు శ్రీనివాసరావు.

"మీరు యేర్పాటు చేస్తానంటే; నేను కాదంటానా చెప్పండి...నాకూ పేరు ప్రతిష్టలు కావాలిగా" నవ్వేసింది పద్మ. ఆ నవ్వులో ముత్యాలు రాలినయ్. మురిసిపోయాడు శ్రీనివాసరావు తాత్కాలికంగా.

మరి కాస్సేపట్లో కారు కదిలింది.

* * *

ఉదయం యెనిమిది గంటలు కావస్తుంది. రామానుజం అప్పుడే వచ్చిన దినపత్రిక చూస్తున్నాడు. పద్మ లోపలుంది.

ఇంటిముందు కారాగింది. మొదట్లో కాస్త గాభరాపడ్డాడు రామానుజం. తమ యింటికి కారులో యెవరు వస్తారా అన్నదే సందేహం. చేతిలోవున్న పత్రికనుమడిచి బల్లమీద పడేశాడు.

కారునుండి దిగివస్తున్న యువకుణ్ణి గుర్తు పట్టాక, తమాయించుకున్నాడు. అతను రాత్రి తనతో మాట్లాడిన యువకుడే.

"రండి...రండి...కూచోండిలా..." అంటూ ఆప్యాయంగా ఆహ్వానించి ముందు గదిలో ఆసనం చూపించాడు.

ఆ యువకుడు కూచున్నాడు. క్షణం నిశ్శబ్దం. ఏం మాట్లాడాలో ఆలోచించు కుంటున్నాడు రామానుజం అతని మొహం లోకి చూస్తూ.

"నా పేరు కేశవమూర్తి. రాత్రి మీతో మాట్లాడాను...గుర్తుందా!"

తనే పరిచయం చేసుకున్నాడా యువకుడు.

"గుర్తులేకేమండీ? మీ లాంటి వారిని ఒక్కసారి చూస్తే చాలుకదటండీ - మర్చి పోకండా వుండడానికి! ఇంతకీ, మీరు మా అమ్మాయితో మాట్లాడుతానంటారు. అంతేనా?" అన్నాడు రామానుజం.

"ఔనండీ:"

"పెద్దవాణ్ణి నేనుండగా, ముందా విషయ మేమిటో నా చెవిన వెయ్యడం ధర్మంకదండీ! ఇలా అంటున్నానని మరేం అనుకోకండి."

"అనుకోడానికేముందిలెండిఅ...లాగేకానీండి. మీఅమ్మాయి నృత్యప్రదర్శనలు ఓ పది పరిసర ప్రాంతాల్లో - అంటే పట్టణాల్లో సుమండీ - ఏర్పాటు చెయ్యాలని వుంది. ఆ విషయమే మాట్లాడాలని వచ్చాను..."

రామానుజం మొహం వికసించింది. అటు వంటి అవకాశంకోసం యెన్నో రోజుల్నించి ఎదురు చూస్తున్నాడు. అతని మనసులో ఎన్నో ఆలోచనలు ఉత్సాహంతో గంతులు వేశాయి. పద్మమీద యీయనకి తప్పకుండాసదభిప్రాయం వుండివుండొచ్చు. లేకుంటే, యెందుకింత శ్రమ తీసుకుని వస్తాడు? ఇటువంటి అభిమానం, పద్మ అదృష్టాన్ని ఒక్కసారి అందల మెక్కిస్తుందేమో యెవరు చెప్పగలరు?

[illegible] ... యౌవ్వనంలో వున్న వాడు ... బహుశా వివాహంకూడా జరిగి వుంటాడు...ఏవేవో ఆశలు అల్లుకున్నాయతనిలో.

"ఓ: దానికేం? మహాభాగ్యమండీ! మీ వంటివారికి యిటువంటి సంకల్పం కలిగిం దంటే. మా అమ్మాయి అదృష్టమే. కూచోండి ...అమ్మాయిని పిల్చుకొనివస్తాను..." చర చరా లోపలికివెళ్ళాడు రామానుజం.

కేశవమూర్తి కుర్చీలో కూచుని, పద్మ రాక కోసం ఆసక్తితో ఎదురుచూశాడు.

కొద్దిసేపటికి పద్మ, రామానుజం కలిసి వచ్చారు.

"నమస్కారమండీ" నమస్కరించింది పద్మ వినయంగా.

"నమస్కారం" అని మొహంలోకిచూస్తూ అన్నాడు మూర్తి. "మీరు నృత్యంలో వున్నప్పుడేకాదు మామూలుగాకూడా మీరు అందంగానేవుంటారు.." అనుకున్నాడు ఆ క్షణంలో.

"[illegible] చూశావండీ! అద్భుతంగావుంది. అప్పుడే నా అభినందనలు చెప్పుకోవా లనుకున్నాను, కాని, వీలుపడింది కాదు...ఇ ప్పు డ ం దు కో ం డి..." మంద హాసంతో అన్నాడు.

అతనినోట ఆ ప్రశంసవిని మురిసిపోయింది. అదేమిటో మరి—సిగ్గు ఆవరించింది. మొహం కొ_స్త దించుకుని "ధన్యవాదాలు" అంది.

"మీ నృ త్య ప్ర ద ర్శ న చూడ్డం యిదే ప్రథమం. అయినా, నాకు యేమిటనిపించిందో తెలుసునాండీ!... మీ ప్రదర్శనలు వూరూరా యేర్పాటుచేసి, "నృత్యకళ" అంటే యేమిటో ప్రజలకు తెలియచెయ్యాలనిపించింది.ఆ నిశ్చ యాన్ని మీ ముందు వుంచాలని యిలా వచ్చే శాను. మీకు అభ్యంతరమేమీ లేకపోతే, మీ నృత్యప్రదర్శనలు సుమారు పది పట్టణాల్లో యేర్పాటు చేస్తాను. మీ కు ప్ర తి ఫ ల ం గా మొ త్తం మూడు వే ల రూ పా య లు ముట్ట జెప్తాను. ఇక మీ అంగీకారమే తరవాయి. ఆలోచించండి. ఇదిగోండి...కాంట్రాక్టుకూడా


దీ ఉయ్యూరు కో ఆపరేటివు

మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్

No. H. 1503

స్థాపితం: 1947 సంవత్సరము

కంట్రోలు ధరలకు రైతులకు రసాయనిక ఎరువులు, బియ్యం తదితర వస్తువులు సప్లయి చేయుచున్న సంస్థ ప్రభుత్వ సహకారంతో గోపువానిపాలెం వద్ద రైసుమిల్లు నిర్మాణము చేయుచున్నారు.

మెయిన్ రోడ్డు :: ఉయ్యూరు

తయారుచేసి తెచ్చాను. మీకు యిష్టమైతే సంతకం పెట్టండి. అడ్వాన్సుగా అయిదు వందలు తీసుకోండి..." అంటూ కోటుజేబు లోంచి కాంట్రాక్టు ఫారమూ, డబ్బూ తీసి ఆమెకి అందించబోయాడు.

పద్మ, రామానుజం తబ్బిబ్బయి పోయారు. హఠాత్తుగా యిటువంటి అవకాశం రావడం వారికి స్వప్నలోకంలో వున్నట్టే అనిపించింది. పద్మ ఆనందానికి అవధుల్లేక పోయాయి. అనుకోకుండా తనకీ అదృష్టం పట్టడం, తన భవిష్యత్తుకి పూలబాటేమో ననిపించిందామెకి. తనకీ పేరు ప్రతిష్టలు కావాలి. తనొక మంచి నర్తకి అని పండిత పామరులచే ప్రశంసలు పొందాలి. అంతేగాకుండా యీ మూర్తిగారి అభిమానం చివురించితే, పూవులుపూస్తే, తను విదేశాలకుపోయి, అక్కడకూడా తన నృత్యప్రదర్శనలు యేర్పాటు చెయ్యడానికి అవకాశాలు రావచ్చునేమో ... యిలా పరిపరి విధాల పోయిందామె మనస్సు. తండ్రివేపు చూసింది.

"మీరేమంటారు నాన్నా ?"

"నాకు సమ్మతమేనమ్మా: నీ యిష్టం చూడు" అనేశాడు ఆలోచనేం లేకుండా. నిజమేమరి ! ఇంక ఆలోచనేవిఁటి ? ఒక్కసారి మూడు వేల రూపాయలు ఎవరు వదులుకుంటారు ? ఇటు వంటి అవకాశం రావడమే అరుదు, ఈ దెబ్బతో పద్మపేరు మోతమోగుతుంది... అనుకున్నాడు లోలోన.

"సరే నాకూ సమ్మతమేనండీ" కాంట్రాక్టు సంతకంపెట్టి డబ్బుతీసుకుని తండ్రికిచ్చింది.

రామానుజం డబ్బులెక్కపెట్టుకుంటున్నాడు. "ఈ విషయం యింత సుళువుగా పరిష్కార మవుతుందని అనుకోలేదు సుమండీ" చిన్నగా నవ్వుతూ అన్నాడు.

"ఏవిటోనండీ పేచీలు పడ్డమంటే నాకు యిష్టముండదు" అనేసి లేచినుంచుంది. "కూచోండి...కాఫీ తీసుకొస్తాను" అనేసి తొందరగా వెళ్ళింది.

కాస్సేపు నిశ్శబ్దం. రామానుజం యింకా డబ్బు లెక్కపెడుతూనే వున్నాడు. కొద్దిసేపట్లో పద్మ కాఫీతీసుకొచ్చి మూర్తికి అందించింది. కాఫీతీసుకొని నిష్క్రమించా డాతను.

పద్మ తన్మయత్వంతో కుర్చీలో వెనక్కి జేరబడింది. ఆమె కళ్ళల్లో మెదుల్తున్నాడింకా.

"బాగా డబ్బున్నట్టుందమ్మా" రామానుజం అన్నాడు డబ్బు జేబులో పెట్టుకుంటూ.

"లేకపోతే కారు వుంటుందా ?"

"నువ్వు చాలా అదృష్టవంతురాలివమ్మా :" మురిసిపోతూ అన్నాడు.

పద్మ లోలోన నవ్వుకుంటూ అక్కణ్ణించి జారుకుంది.

* * *

రోజులు గడుస్తున్నాయి. పద్మ కాంట్రాక్టు పూర్తయ్యింది. అయినా కేశవమూర్తి పరిచయం ముగియలేదు సరికదా, పూలు తొడిగింది. మరికొన్ని ప్రదర్శనలు యేర్పాటు చేశాడు. ఈ ప్రదర్శనల్లో బాగా డబ్బు చేసుకున్నాడు కూడా. డబ్బుతోపాటు పద్మమీద అనురాగం కూడా పెరిగింది. అతన్ని తనవేపు ఆకర్షించు కుందుకు పద్మ చేసిన ప్రతీ ప్రయత్నం ఫలించింది. ఇప్పుడు కేశవమూర్తి ఆమె ప్రేమసాగరంలో కొట్టుకుంటున్నాడు.

"పద్మా! నీతో ఒక్క విషయం మాట్లాడాలి" అన్నాడు ఓరోజు.

"ఏవిటండీ ?" క్రీగంటితో చూస్తూ అంది పద్మ వయ్యారంగా.

"నన్ను వివాహం చేసుకోడానికి నీకేమన్నా అభ్యంతరమా ?"

ఆ ప్రశ్న యెప్పటికైనా అతని నోటినుండి వస్తుందన్న నమ్మికతోనూ, ఆశతోనూవున్న పద్మ ఆశ్చర్యపోలేదు. పైగా మురిసిపోయింది.

"అభ్యంతర మేముంది ? నా అదృష్ట మను కుంటాను. నా పూజలు ఫలించాయనుకొంటా" తన్మయత్వంలో మునిగిపోతూ అంది తృప్తిగా.

"అది నేననవల్సిన మాట పద్మా !" అంటూ ఆమెను దగ్గరికి తీసుకొన్నాడు.

* * *

కేశవమూర్తి, పద్మల వివాహమయ్యింది. ఇంతవరకూ, పద్మ వూహించిన విధంగానే అంతా జరిగింది. ఇక తను నర్తకిగా దేశదేశా

ఎంతో ప్రఖ్యాతి పొందవచ్చు ననుకుంది. ఆ కోరికే యింక మిగిలిందనుకుంది.

కేశవమూర్తి యిప్పుడు నృత్య ప్రదర్శనల విషయమే ప్రస్తావించడం లేదు. అదే పద్మకి అర్థం కాలేదు.

ఒకరోజు కేశవమూర్తి న్యూస్ పేపరు చదువుతూ కూర్చుంటున్నాడు. పద్మ యితనికి ఎదురుగా వచ్చి కూచుంది. మూర్తి ఆమె మొహంలోకి మందహాసంతో చూశాడు. ఆమెను చూస్తూ కూర్చుంటే చాలు - యిట్టే కాలం గడిచి పోతుందనుకుంటున్నాడు యిటీవలే. బ్రహ్మ: ఎంత అందమూ, అందానికి తగ్గ అకృతిగా ఆమెను యెలా సృష్టిం చేశాడో బ్రహ్మ!

“మొన్న పారిస్ వెళ్లామన్నారు. ఏం జేశారండీ!” అడిగింది.

“వెళ్లాం కదా! ఆ ప్రయత్నంలోనే వున్నాను.”


“అక్కడ నా నృత్య ప్రదర్శనకి యేర్పాట్లు చెయ్యాలి మీరు వెళ్లినప్పుడే బొంబాయిలో ఓ ప్రోగ్రాము పెడితే కాదూ?” అంది పద్మ.

కేశవమూర్తి నవ్వేడు. ఆ నవ్వులో నిర్లక్ష్యం తొంగిచూస్తోంది.

“ఇంకా నువ్వు ఆ దృష్టితోనే వున్నావేమిటి పద్మా? ఇప్పుడు నువ్వు నర్తకివి కావు. గృహిణివి. ఉన్నతాధికారి కేశవమూర్తి భార్యవు. నువ్వు నృత్యం చెయ్యడమేమిటి?” అన్నాడు ఆమె కేసి చూస్తూ.

పద్మ తెల్లబోయింది. మొహంలో రంగులు మారాయి. కళ్ళు తిరిగినట్లయ్యాయి. తన ఆశలన్నీ, తన కలలన్నీ సమూలంగా నాశనమయ్యాయని బాధపడింది.

“నృత్యకళ అంటే నాకు యెంత అభిమానమో, యిష్టమో మీకు తెలుసు. ఈ కళలో ఒక స్థాయినందుకోవాలనీ, అంతర్జాతీయంగా ఖ్యాతి సంపాదించాలని ఒక కోరిక బలీయంగా వుండేదండీ! మీరు నన్ను వివాహం చేసుకుంటానన్న రోజు, కోరికతీరే అవకాశాలు లభిస్తాయికదా అని మురిసిపోయాను. కాని, మీరు యిప్పుడిలా అంటుంటే, యేమనాలో





వేతపాకం వచ్చేవరకూ కలపాలి

అర్థంకాదు. ఇది నా దురదృష్టం" బాధపడుతూ అంది. ఆమె కళ్ళు చెమ్మగిల్లడం కేశవమూర్తి గమనించాడు.

"పద్మా ! నువ్వు యింతగా బాధపడ్డం నాకు బాధగావుంది. నా భార్య నృత్య ప్రదర్శన లివ్వడం నామనస్సుకి విరుద్ధం. యిందుకే, నేను అన్నాను. నువ్వు అంతగా బలవంతం చేస్తే, నీ తృప్తి కోసం యేర్పాటు చెయ్యడానికి వెనుకంజ వెయ్యను. ఇది నా స్వంత అభిప్రాయం. ఆపైన నిర్ణయించుకునే అవకాశం నీకే యిస్తున్నాను" అన్నాడు.

పద్మ గట్టిగా నిట్టూర్చింది. భర్త అభిప్రాయాన్ని అర్థం చేసుకుంది. తను బలవంతంగా ఒప్పించినా, ఆయన మనసు కష్టపెట్టినట్టే అవుతుందని వూహించింది.

"కళారాధన దృష్టిలో పెట్టుకుని, నా ప్రదర్శనలు యేర్పాటు చేసిన మీరు, యిప్పుడు అది విస్మరించుతున్నారేమో" అంది మరో ప్రయత్నంగా.

కేశవమూర్తి గట్టిగా నవ్వేడు.

"కళారాధనా ! మంచిదానవే పద్మా ! నేను నీ నృత్యప్రదర్శనలు యేర్పాటు చేసింది కళను వుద్ధరించాలని కాదు. కళారాధనకోసమూ కాదు. కేవలం డబ్బు గడించాలన్న ధ్యాసతోనే. ఇదేనా స్వార్థం. ఇప్పుడు నువ్వు నా భార్యవు గనుక, ఒక విధమైన బాధ్యత యేర్పడింది. నీ అందాన్ని నేనొక్కణ్ణే ఆస్వాదించాలి... నీ నృత్యాన్ని నేనే ఆనందించాలి. అంతేగాని, పరాయివాళ్ళకు ఆ అవకాశం కలిగించదల్చుకోలేదు. ఇదొకరకం స్వార్థం. ఆ స్వార్థం, సాధారణంగా అందరిలోనూ వుండేదే ! పైగా నా డబ్బు నా స్వార్థాన్ని మరింత బలపరుస్తోంది. ఇకపోతే "ప్రఖ్యాతి" అంటావా ? లక్షాధికారి కేశవమూర్తి భార్యవన్న ప్రఖ్యాతి నీకు రానే వచ్చింది. ఇంతకుమించిన "ఖ్యాతి" యింకేం కావాలి ? ఈ రోజుల్లో, డబ్బుకి మించిన మరే యితర శక్తిలేదు పద్మా - ఖ్యాతి సంపాదించడానికి ; అందుకని, యీ ఆలోచనే నీకు అనవసరం...నిశ్చింతగా, హాయిగా జీవితాన్ని గడిపేద్దాం. అంతకంటే కావల్సిందేముంది ; ఏమంటావు ?" మందహాసంతో ఆమె కళ్ళల్లోకి చూశాడు.

"మీ మాటకి నే నెప్పుడూ అభ్యంతరం చెప్పనండీ ; మీ సంతోషమే, నా సంతోషం ..." అంటూ అక్కడ్నించి లేచింది.

"కోపం వచ్చిందా ?" ఆమె చుబుకాన్ని తాకుతూ లాలనగా అడిగాడు.

"అబ్బే : లేదండీ : కోపం యెందుకూ ?"

"అయితే నవ్వు... యేదీ ?" ఆసక్తిగా చూశాడు.

పద్మ నవ్వింది. ముత్యాలురాలాయి. మురిసిపోయాడు కేశవమూర్తి.

"మన జీవితాలు యిలా మధురంగా గడిచిపోనీయ్ పద్మా:" అంటూ కూచుండిపోయాడు.

పద్మ అక్కడ్నించి జారుకుంది. భర్త అన్న మాటల్లో యెంతో భావం వుందనిపించింది. ఔను : నిజమే: ఇలా మధురంగా జీవితం గడిపేస్తే చాలు...అనుకుంది. అయితే, తన స్వప్నం చెదిరిపోయింది !

★